క్లుప్తంగా

రేపు విశ్రాంత బోధన, బోధనేతర సిబ్బందికి క్రీడలు

కేయూ క్యాంపస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 22న కాకతీయ యూనివర్సిటీలో విశ్రాంత బోధన, బోధనేతర సిబ్బంది సంఘాల ఆధ్వర్యంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో పలు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ (పురుషులు), బాల్ బ్యాడ్మింటన్ (పురుషులు), షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), టెన్నికాయిట్ (మహిళలు) పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల రిటైర్డ్ సిబ్బంది రిక్రియేషన్ సెక్రటరీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ బోధనేతర సిబ్బంది రిక్రియేషన్ సెక్రటరీ సంగాల గిడియన్‌ను సంప్రదించాలని సూచించారు.

రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: రాష్ట్రంలో ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు కోరారు. ఈమేరకు జిల్లాకు శనివారం వచ్చిన బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పల్నాటి రమేష్, ఇమ్మడి సుధాకర్, దేవేందర్, ప్రభాకర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై విచారణ చేయించండి

హన్మకొండ అర్బన్: నగరంలో అనేక చోట్ల ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు, వారి అనుచరులు ఆక్రమించారని, వాటిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహ్మద్ అంకూస్ కోరారు. ఈమేరకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలెక్టరేట్‌లో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. లష్కర్‌సింగారంలోని సర్వే నంబర్ 325, పెద్దమోరీ వద్ద 182,183 సర్వే నంబర్లలో వ్యాపార సంస్థలు వెలిశాయన్నారు.

వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వండి

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ బరిలో తాను ఉన్నట్టు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కందుకూరి రజనీకాంత్ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు.

అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి


విజేతలకు మెమొంటోలు అందజేస్తున్న మెరుగు అశోక్

ఖిలా వరంగల్: విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని బీఆర్ఎస్ నాయకుడు మొరుగు అశోక్ సూచించారు. ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ మైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు మెమొంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అనిల్, అవినాష్, గడ్డం రవి, చింతం విజయ్, అంకతి అఖిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మడికొండ: క్రిమిసంహార మందు తాగి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన సంఘటన టేకులగూడెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మహ్మద్ ఖాతుర్ పాషా(29) అప్పుల బాధతో ఈనెల 18వ తేదీన క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై జక్కుల రాజబాబు తెలిపారు. మృతుడి భార్య మహ్మద్ కోసర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బంగారు గొలుసు మాయం

హసన్‌పర్తి: తన మెడలో నుంచి బంగారు గొలుసు మాయమైనట్లు బాధితురాలు తెలిపింది. ఈమేరకు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసింది. నగరంలోని ముచ్చర్లకు రమాదేవి పనులు ముగించుకుని నిద్రించారు. ఉదయం గమనించేసరికి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు కనిపించకుండా పోయింది. గొలుసు కోసం ఇంటితో పాటు పరిసరాల ప్రాంతాల్లో వెతకగా, గొలుసు లభ్యం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

వైభవంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

- అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నగరంలోని పలు ఆలయాల్లో స్వచ్ఛ తీర్థ, అన్నదానాలు


ప్రసంగిస్తున్న నందివాడ అనంతలక్ష్మి


సీపీని సన్మానిస్తున్న పూజారి శ్రీనివాస్‌శర్మ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అర్చకులు

హన్మకొండ కల్చరల్: అయోధ్యలో బాలరామమూర్తి ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా నగరంలో పలు చోట్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలు శనివారం జరిగాయి. వరంగల్ ఏకశిలా వైభవ మండలి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న శ్రీమద్రామాయణ సప్తాహం శనివారం సాయంత్రం వైభవంగా ప్రారంభమైంది. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీరోడ్డులోని రెడ్డి మ్యారేజ్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మండలి గౌరవాధ్యక్షుడు సీఎస్ రెడ్డి, ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహర బాబు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త నందివాడ అనంతలక్ష్మి, ఏకశిలా వైభవ మండలి బాధ్యులు సౌమిత్రి లక్ష్మణాచార్య, కుందావఝ్జల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయంలో సీతారాముల కల్యాణం

మడికొండ: అయోధ్యలో సోమవారం రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మడికొండలోని వాల్మీకి మహర్షి ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోగి లింగమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం మెయిన్ రోడ్డు నుంచి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. 12.20 నిమిషాలకు పూజా కార్యక్రమం, సీతారాముల కల్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శోభాయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకాలని కోరారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు శ్రీరాముడి శోభాయాత్ర

వరంగల్ చౌరస్తా: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని వరంగల్ గోవిందరాజుల గుట్ట ఆవరణలో అర్చకులు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శనివారం శ్రీరాముడి శోభాయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. గిర్మాజీపేటలోని గోవిందరాజస్వామి ఆలయం నుంచి గోశాల వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసాస్వామి, లక్ష్మణస్వామి, క్రాంతి కుమార్, కృష్ణమూర్తి, అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి ప్రతినిధులు మరిపెల్లి సంజీవరావు, రాపాక ఉపేందర్, బండా శ్రీనివాస్, పూర్ణచంద్ర చౌదరి, బందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 22న గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తి ఆలయం నుంచి ప్రారంభమై స్టేషన్‌రోడ్డు మీదుగా హెడ్ పోస్టాఫీస్, ఆకారపు గుడి, వరంగల్ చౌరస్తా, జేపీఎన్ రోడ్, దుర్గేశ్వరస్వామి గుడి, పిన్నావారి స్ట్రీట్, ఎల్లంబజార్, లక్ష్మీటాకీస్, రాములవారి, కొత్త బొడ్రాయి మీదుగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు.

మార్కండేయ ఆలయంలో స్వచ్ఛ తీర్థ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా దేవాయాలల్లో శుద్ధి నిర్వహించాలని ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఆలయాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచంద్రారెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు మేకల శంకర్, నాయకులు దాసరి రాజు, సునీల్, సాయికిరణ్, శ్రీకాంత్, వేణు, సుమన్, నరేష్ పాల్గొన్నారు.

రేపు ఆలయాల్లో మహాఅన్నదానం

హసన్‌పర్తి: అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా హసన్‌పర్తిలోని రాజరాజేశ్వరస్వామి, భక్త మార్కండేయ స్వామి ఆలయాల్లో సోమవారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం గణపతి హోమం, మృత్యుంజయ హోమం, హనుమత్ హోమం, రామ హోమాన్ని జరిపించనున్నట్లు వివరించారు. అనంతరం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

శ్రీరాముడి జెండాల పంపిణీ

కాజీపేట అర్బన్: అయోధ్య శ్రీరాముడి జెండాలను 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేటలో శనివారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెరుగు సురేష్, చంద్రపాల్, శోభన్, శేఖర్, సతీష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి సీపీకి ఆహ్వానం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలోని దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 22న జరగనున్న సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి రావాలని సీపీ అంబర్ కిశోర్‌ఝాను ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ కోరారు. ఈమేరకు సీపీకి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందించారు.

షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న రాఘువేందర్

కాజీపేట రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్స్‌లో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్‌ను ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్, షటిల్, క్యారమ్స్, చెస్, బిలియర్డ్స్, టేబుల్ టెన్నిస్, భరతనాట్యం, పాటల పోటీలు, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాసరచన పోటీలు, ఫోక్ డ్యాన్స్‌లు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా, కాజీపేట రైల్వే స్టేడియంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్స్‌ను రైల్వే ఆస్పత్రి సీనియర్ ఎంఎస్ డాక్టర్ నిరంజన్‌రావు టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వర్, సభ్యులు ధారవత్ రఘు, ప్రశాంత్, ఎస్.ప్రవీణ్, రవికుమార్, చుంచు ప్రశాంత్, ఆర్గనైజర్లు మహేష్, సునీల్, ఎండీ.ముజాహిద్, మహేష్‌కుమార్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్‌కుమార్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకుడు బి.వి.ప్రణయ్‌కుమార్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. సెంటిమెంట్ ఎనాలిసిస్ యూజింగ్ లింగ్విస్టిక్ సోషల్ అట్రిబ్యూట్స్ అండ్ డీప్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మర్ టెక్నిక్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ప్రణయ్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ ఎం.సదానందం పర్యవేక్షణలో ప్రణయ్‌కుమార్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోండి


చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న జగన్మోహనాచారి, అశోక్‌కుమార్

కాశిబుగ్గ: వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వ్యాక్సిన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనాచారి సూచించారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వ్యాక్సిన్ కేంద్రాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్‌తో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్మోహనాచారి మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిలో చిన్నారులకు వ్యాక్సినేషన్ ఉంటుందని వివరించారు. సీకేఎం ఆస్పత్రి ఏఎన్ఎం, ఆస్పత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు మధుకర్‌కు అభినందన

హన్మకొండ: ఫిలిం సెన్సార్ బోర్డు ప్యానల్ సభ్యుడు జన్ను మధుకర్‌ను జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. హనుమకొండ వడ్డెపల్లిలోని జైభీమ్ యూత్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మధుకర్‌ను జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్, ప్రతినిధులు తాళ్లపల్లి యోబు, ప్రశాంత్‌కుమార్, సుదర్శన్, పీటర్ అభినందించారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ సభ్యులు ప్రవీణ్, రత్నం, వీరస్వామి, దాసు, పవన్, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 1,116 జంటలతో సీతారామ కల్యాణం



మాట్లాడుతున్న త్రిపురనేని గోపిచంద్

నయీంనగర్: అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం ఉదయం ములుగురోడ్డులోని సప్తధామంలో 1,116 జంటలతో సమష్టి సీతారామ కల్యాణం - పట్టాభిషేకం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు శివానంద గురు కల్చరల్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ధర్మపురి పీఠాధిపతి తుని తపోవనం సచ్చిదానంద సరస్వతి మహాస్వామి హాజరవుతున్నారని చెప్పారు. సమావేశంలో ట్రస్టీలు బండారు సాయినారాయణ, సోమా రామయ్య, గందె ఉమాశంకర్, సదాశివుడు, పబ్బతి నరేష్, రేపాల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షురాలికి సన్మానం

కాజీపేట: బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా మరోమారు ఎన్నికైన రావు పద్మను కాజీపేట మండల కేంద్రంలో నాయకులు శనివారం సన్మానించారు. దర్గా కాజీపేట ప్రాథమిక సహకార సంఘం సభ్యుడు కాయిత రాజ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో పెసరు తిలక్, కాయిత కుమార్, సుంచు ప్రశాంత్, బోలకొండ సారంగం, సారంగపాణి పాల్గొన్నారు.

యువ రైతులకు విద్యార్థుల సన్మానం


యువరైతులను సన్మానిస్తున్న విద్యార్థులు

వరంగల్: ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రతినెలా నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 'జై జవాన్.. జై భారత్' నినాదంతో వ్యవసాయంలోని పంటలు, వాటి సాగుబడి, దిగుబడి, ఎగుమతి, వ్యవసాయ పనిముట్ల గురించి యువ రైతులతో విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ తెలిపారు. అందులో భాగంగా గీసుకొండ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన తిప్పారపు రాజు, దుగ్గొండి మండలం స్వామిరావుపల్లికి చెందిన దాసరి రాజు హాజరై విద్యార్థులకు వ్యవసాయ రంగం గురించి శనివారం వివరించారు. అనంతరం ఆ యువరైతులను విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రంజిత్, సిబ్యాచ్ ఇన్‌చార్జ్ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి


బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అనితారెడ్డి, తదితరులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలోని సెమినార్ హాల్‌లో అంధ నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జాతీయ వినియోగదారుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి హాజరై అంధ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం, బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూ శారద, లక్ష్మీకాంతరెడ్డి, వెంకట్రాంరెడ్డి, నల్లెల్ల రాజయ్య, సంఘం బాధ్యులు మహేందర్, వీరన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి


హనుమకొండ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

న్యూశాయంపేట: ఇటీవల ఎన్నికైన ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన కమిటీ సభ్యులు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యల సమస్యలు పరిష్కరించాలని వారికి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మహ్మద్ సాజిద్‌పాషా, ప్రధాన కార్యదర్శి ఎంఏ.నయిమ్, కోశాధికారి మహ్మద్ అమీర్, గౌరవ సలహాదారులు వహీద్‌గుల్షన్, ఇస్మాయిల్‌జబీ, వరంగల్ డీపీఆర్ఓ అయూబ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ మునవర్, అక్రం, రియాజుద్దీన్, జాబ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ జర్నలిస్టులను కాపాడుకుంటాం..

నయీంనగర్: ఉర్దూ జర్నలిస్టులను కాపాడుకుంటామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఇటీవల ఎన్నికైన తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హన్మకొండ: క్రెస్ట్ గణిత ఒలింపియాడ్‌లో హనుమకొండ సుబేదారిలోని తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని రామన్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. జాతీయ స్థాయిలో 16మంది విద్యార్థులు 100లోపు, 100 మంది 2వేల లోపు ర్యాంకులు సాధించారని వివరించారు. పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, డైరెక్టర్‌తోపాటు ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ అనుపమ, తదితరులు అభినందించారు.

కేయూలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ మొదటి, రెండోగేట్ ఎదుట స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాకతీయ యూనివర్సిటీలోని ఉద్యోగులు, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బైక్‌ర్యాలీ నిర్వహించి, ట్రాఫిక్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. హెల్మెట్ ధరించి బైక్ నడపాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ.ప్రసాద్, బాధ్యులు అనిల్‌కుమార్, మధుకర్‌రావు, తేజ, శ్రీధర్‌కుమార్, విజయ్‌కుమార్, నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ బాధ్యులు శ్యామ్, విజయకుమార్, కాంట్రాక్టు అధ్యాపకులు సంతోష్, స్వప్న, లక్ష్మీప్రసన్న రాణి, కల్పన, అమరేందర్ పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో జర్నలిజం పాత్ర కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌లాల్

కేయూ క్యాంపస్: సమాజ నిర్మాణంలో జర్నలిజం కీలకపాత్ర వహిస్తోందని కాకతీయ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత సమావేశాన్ని ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యాక సమాజం కార్యక్షేత్రంగా చేసుకొని పనిచేయాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కేయూ జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులకు మీడియా రంగంలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. సమావేశంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు నరసింహారాములు, శ్రీకాంత్‌యాదవ్, పద్మ, వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, డాక్టర్ శంకర్, చిరంజీవి పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల డిమాండ్ల సాధనకు యాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నయీంనగర్: రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ కులస్తులు, ముదిరాజ్ సంఘాలను ఏకతాటిపై తీసుకురావడానికి, వారి డిమాండ్ల సాధనకు ఉమ్మడి 10 జిల్లాలో చేపట్టనున్న చైతన్యయాత్రను వరంగల్ జిల్లా నుంచి శనివారం ప్రారంభిస్తున్నట్టు తెలంగాణ ముదిరాజ్ జేఏసీ అధ్యక్షుడు పొల్కం లక్ష్మీనారాయణ తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో సాధికారత సాధించడం కోసం పల్లెపల్లెకు, గడపగడపకు చైతన్యయాత్ర చేస్తామని వివరించారు. ముదిరాజ్‌లను బీసీ- డీ నుంచి బీసీ -ఏలో కలపాలని, ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి వెంగళ సదానందం, వైస్ చైర్మన్ పగిడాల సుధాకర్, మహిళా అధ్యక్షురాలు లింగాల పుష్పలత, మహిళా ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మురళి, తదితరులు

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని ఆకాంక్ష ఫంక్షన్ హాల్‌లో శనివారం బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్‌గా కొల్లూరి యోగానంద్, పర్యవేక్షణ కమిటీ కన్వీనర్‌గా కేడల జనార్దన్, సమన్వయ కమిటీ కన్వీనర్‌గా గుండు పూర్ణచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం హనుమకొండ రాంనగర్‌లోని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ, రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్‌వైఎఫ్) ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 11నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాల వాల్‌పోస్టర్‌ను మురళితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దామరకొండ కర్ణాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల జాతిని ఆదుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న రాజు

నయీంనగర్: బ్యాంకులతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబాలకు 100శాతం సబ్సిడీతో రుణాలు అందించి ఆదుకోవాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరుకల పథకానికి కేటాయించిన డీపీఓ ఖాతాలో ఉన్న రూ.60కోట్ల నిధులను విడుదల చేయాలని, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, మానుపాటి రమేష్, కేతిరి రాజశేఖర్, మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీఎన్జీఓస్ బాధ్యులు

హన్మకొండ చౌరస్తా: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తోందని టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. హనుమకొండలోని టీఎన్జీఓఎస్ భవన్‌లో ఐనవోలు యూనిట్ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీఓ బాధ్యులు సోమయ్య, వేణుగోపాల్, రాజేష్, శ్యాంసుందర్, రాము, రఫీ, సుధాకర్, సారంగపాణి, రాజమౌళి, అశోక్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్‌యూపీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

విద్యారణ్యపురి: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్‌యూపీపీ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ -2024ను హనుమకొండలో తన క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎఫ్ఎస్.అలీ, బాధ్యులు రాజమహేందర్, సారయ్య, శ్రీనివాస్, విష్ణుమూర్తి, మంజులాల్, శిరీష, కిషన్‌నాయక్, చక్రూ పాల్గొన్నారు.

దివ్యాంగుల క్యాలెండర్..

ఖిలా వరంగల్: నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.అజీమ్, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు అంబటి రాజేందర్ ఆధ్వర్యంలో దివ్యాంగుల క్యాలెండర్‌ను మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌గౌడ్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సతీష్, కోశాధికారి బత్తిని రాజు, పాకాల మనోహర్, బిల్లా రమేష్, అడ్లూరి వాణి, సంగి సునీత, అబ్దుల్ షబ్బీర్, రాజు, అశోక్, వంశీ, రమేష్, మహేష్, సాయిరాం, శివరాం తదితరులు పాల్గొన్నారు.